క్లుప్తంగా

కోదాడ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా రాంచందర్‌రావు



బాధ్యతలు స్వీకరించిన రాంచందర్‌రావును సన్మానిస్తున్న సిబ్బంది

కోదాడ : కోదాడ మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా అదే కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రాంచందర్‌రావును ప్రభుత్వం నియమించింది. గురువారం కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన విజయశ్రీని జాజిరెడ్డిగూడెంకు బదిలీ చేశారు. కాగా, నూతన ఎంపీడీఓకు ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ కృష్ణకుమారి తదితరులు అభినందనలు తెలిపారు.

షూటింగ్ బాల్ క్రీడాకారిణి శిరీషకు ప్రోత్సాహకం



శిరీషకు నగదు అందజేస్తున్న రిటైర్డు ఉద్యోగులు

కోదాడఅర్బన్ : అనంతగిరి మండల గోండ్రియాల గ్రామానికి చెందిన గార్లపాటి శిరీష గత నెల విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచింది. మార్చిలో ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. కాగా, శిరీషది పేద కుటుంబం కావడంతో పోటీలలో పాల్గొనేందుకు కోదాడ రిటైర్డు ఉద్యోగులు శిరీషకు గురువారం కోదాడ పెన్షనర్స్ భవన్‌లో రూ.50 వేల నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య, సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, లక్ష్మీనర్సయ్య, సుదర్శన్‌రెడ్డి, రాంబాబు, విద్యాసాగర్, అమృతారెడ్డి, వరప్రసాదరావు, నర్సయ్య, శోభ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెంలో ఎంపీటీసీ నిధుల ద్వారా మంజూరైన రూ.2 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎన్‌డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ దొంగరి అరుణసత్యనారాయణ, మాజీ ఎంపీపీ గొట్టెముక్కల నిర్మల, చింతకుంట్ల కాంతమ్మ, మాధవరావు, శ్యాంసుందర్‌రావు, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తపాలా దినోత్సవం



సబ్ పోస్ట్ మాస్టర్ వీరారెడ్డిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని పోస్టాఫీస్ కార్యాలయంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తపాలా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ పోస్ట్ మాస్టర్ వీరారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, విశ్వనాథం, ఆదిరెడ్డి, రమేష్‌బాబు, సురేష్ సైదులు, శౌరి, కృష్ణప్రసాద్, మురళి తదితరులు ఉన్నారు.

కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

హుజూర్‌నగర్ : కనీస మద్దతు ధరల చట్టం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనీస మద్దతు ధరలను పెంచుతున్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిందని, దానితో ఒరిగేది ఏమీ లేదని ఆయన అన్నారు. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి చేయకుండా మోసం చేసిందని అన్నారు. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం కోర్టులో దొంగచాటుగా కేసు వేయించి స్వామినాథన్ సిఫారసులను అమలు చేయలేదన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలలో కనీస మద్దతు ధరలపై తప్పనిసరిగ్గా చట్టం తేవాలని ఆయన కోరారు.

పేదోడి కల నెరవేరేదెప్పుడో!

- బాలాజీ నగర్‌లో 560 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం
- ఎన్నికల ముందు హడావుడిగా గృహప్రవేశాలు
- సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
- ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు



బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

కోదాడ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. ఇళ్ల నిర్మాణం పూర్తయినా ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అయితే పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో పేదల కోసం 560 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి 2018 మార్చి 7న శంకుస్థాపన చేశారు. మూడు సంవత్సరాల క్రితం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేశారు. ఇళ్ల పంపిణీ కోసం డ్రా తీసి 8 నెలలు దాటింది. ఇక గృహ ప్రవేశాలు జరిపి కూడా ఐదు నెలలు దాటింది. అయినా ఇప్పటివరకు కనీస సౌకర్యాలు కల్పించకుండా అలాగే వదిలేశారు. ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలని చెపుతున్నా నిధులు లేవని అధికారులు కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల ముందు గత సంవత్సరం ఆగస్టు నెలలో హడావుడిగా గృహ ప్రవేశాలు నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించకుండా వదిలేశారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, కరెంట్ వంటి సౌకర్యాలు కల్పించలేదు. దీంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం లబ్ధిదారులకు ఎదురుచూపు తప్పడం లేదు. ఇదిలా ఉండగా మూడు సంవత్సరాల నుంచి నిర్మించిన ఇళ్లను పట్టించుకోకుండా వదిలేయడంతో ఇళ్ల కిటికీల అద్దాలను కొందరు ఆకతాయిలు పగులగొట్టారు. ఇళ్ల తలుపులు, ధర్వాజలు చెదలు పట్టాయి.

ఎన్నికల ముందు హడావుడి..

కాగా, కోదాడలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల గృహ ప్రవేశాలను అసెంబ్లీ ఎన్నికల ముందు నిర్వహించాలని అప్పటి ప్రభుత్వం చెప్పడంతో అధికారులు సౌకర్యాలు కల్పించడానికి పనులు మొదలు పెట్టారు. సెప్టిక్ ట్యాంక్‌ల నిర్మాణం, తాగునీటి కోసం ట్యాంక్ నిర్మాణాలు చేపట్టారు. కానీ అక్కడి నుంచి ఇళ్లకు కనెక్షన్ ఇవ్వడానికి పైప్‌లైన్ నిర్మాణం చేపట్టలేదు. ఆ తరువాతే రోడ్ల నిర్మాణం కూడా వదిలేశారు. విద్యుత్ సౌకర్యం లేదు. ఈ పనులు పూర్తి కాకుండానే ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించారు. త్వరలోనే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన అధికారులు ఐదు నెలలు గడిచినా పనులు పూర్తి చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం వీటి విషయంలో రెండు రోజుల క్రితం వివరాలు అడగినట్లు సమాచారం. పనులను పూర్తి చేసి పేదలకు అప్పగించడానికి ఎంత నిధులు అవసరం అవుతాయో ప్రతిపాదనలు పంపాలని కోరినట్లు తెలిసింది. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ఇళ్ల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే పనులను పూర్తి చేసి పేదలకు అందేవిధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

సీపీఎం కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన



చిల్లెపల్లిలో సీపీఎం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పారేపల్లి శేఖర్‌రావు

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో గురువారం సీపీఎం భవన నిర్మాణానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో హుజూర్‌నగర్ ప్రాంతంలోని చిల్లెపల్లి, చింతకుంట్ల గ్రామాల్లో అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గత నాయకుల త్యాగాలతో నిర్మించిన పార్టీ భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం నిర్మిస్తున్నామన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, తిరుపతయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

బీజేపీకి ఇదే చివరి బడ్జెట్

నేరేడుచర్ల : పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపీ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల బడ్జెట్‌గా ఉందని, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో మొండి చేయి చూపారన్నారు. దేశవ్యాప్తంగా వెనుకబడిన 150 జిల్లాలకు ప్రతి సంవత్సరం అందించే సహాయాన్ని బీజేపీ విస్మరించిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో సవతి తల్లి ప్రేమను చూపించిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

ఎస్‌ఈ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలి



చిలుకూరు : సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నరసింహారావు

చిలుకూరు : సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబోయే చలో సాగర్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జె.నరసింహారావు కోరారు. గురువారం చిలుకూరు మండలంలోని బేతవోలులో జరిగిన సీపీఎం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువులు, కుంటలు నింపి తాగునీటి అవసరాలను తీర్చాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు యగ్గడి లింగయ్య, బుడిగెం రామారావు, నాగాటి రాములు, నారాసాని వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

చెరువులను నింపి పంటలను కాపాడాలి

హుజూర్‌నగర్‌రూరల్ : నాగార్జునసాగర్ ఎస్‌ఈ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ అవసరాలకు పాలేర్ రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంతోషమేనని, అదేవిధంగా ఎడమకాలువ పరిధిలోని చెరువులను నింపి పంటలకు కూడా కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఆయకట్టు రైతులు షేక్ సైదా, కొప్పుల రామిరెడ్డి, సీతారాములు, శ్రీను, మట్టయ్య, సైదులు, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

పది రోజులు సాగు నీరు వదలాలి

పాలకవీడు : సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండుతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్వహించబోయే ఎన్నెస్పీ నీటి పారుదల శాఖ ఎస్‌ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాష్ కోరారు. గురువారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పదిరోజుల పాటు సాగు నీరు వదిలి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మట్టేష్, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, వీరభద్రం, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



హుజూర్‌నగర్ రూరల్ : సర్పంచ్ అన్నెం శిరీషను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు



మునగాల : నర్సింహాపురంలో సర్పంచ్‌ను సన్మానిస్తున్న సత్యనారాయణ


మునగాల : మండలంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో గురువారం గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులను గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ కారింగుల నాగమణి, వార్డు సభ్యులు శ్రీలత, శ్రీను, ప్రభాకర్, కృష్ణ, వెంకన్న, గ్రామపెద్దలు బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, పానుగుల లింగయ్య, చుక్కయ్య, కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వేపలసింగారం సర్పంచ్ శిరీషకు సన్మానం


హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డితో పాటు పాలకవర్గాన్ని పదవీ కాలం పూర్తయిన సందర్భంగా గురువారం గ్రామ పెద్దలు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డిలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గత ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారం, గ్రామ పెద్దల సలహాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో సఫలం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పెండెం నాగమణి, గిరిజాకుమారి, ఉప సర్పంచ్ కర్నె సావిత్రి, వార్డు సభ్యులు, జీపీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మండలంలోని కల్మలచెరువు గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి, వార్డు మెంబర్లను గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భద్రయ్య, రమేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : పదవీ కాలం ముగిసిన సందర్భంగా గురువారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లను ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషా నాగేంద్రబాబులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలకపాత్ర అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, ఎంపీడీఓ ఈదయ్య, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : కల్మలచెరువు సర్పంచ్‌ను సన్మానిస్తున్న వార్డు మెంబర్లు, సిబ్బంది



చిలుకూరు : సర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల వినతి

మఠంపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు కోరారు. ఈమేరకుగురువారం మఠంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులుకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి ఈనెల 16న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మియా, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, మైసయ్య, దేవదానం, గురువారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వెంకటయ్య, నాగయ్య, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

3న వాహనాల వేలం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 20 వాహనాలకు ఈ నెల 3న వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారిణి కె.అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు అదే రోజు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

సేవాలాల్ జయంతి నిర్వహణపై 4న సమావేశం

కోదాడఅర్బన్ : సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న నిర్వహించాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బర్మావత్ రాజునాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. జయంతి నిర్వహణపై ఈ నెల 4న కోదాడ ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గిరిజనులు, గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొని జయంతి నిర్వహణపై చర్చించాలని పేర్కొన్నారు.

కోదండరాం ప్రమాణస్వీకారాన్ని అడ్డుకోవడం తగదు

హుజూర్‌నగర్ : ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాంను బీఆర్‌ఎస్ పార్టీ అడ్డుకోవడం తగదని తెలంగాణ జన సమితి పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్.భిక్షంనాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర పట్టణంలోని టౌన్ హాల్‌లో నల్ల బ్యాడ్జీలతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాయకులు మురళి, ప్రజా గాయకుడు బాదె రాము, నర్సయ్య, సతీష్, నాగరాజు, సంతోష్, చందర్‌రావు పాల్గొన్నారు.

చెరువులను నింపాలి

మునగాల : సాగర్ ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులను నింపి తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. గురువారం ఆయన స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్ : పంట పొలాలకు సాగు నీరిచ్చి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పులిచింతల అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీరందించే విషయంపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. నాయకులు కంచర్ల అరవింద్‌రెడ్డి, పులిచింతల సత్యనారాయణరెడ్డి, తాటి శేఖర్‌రెడ్డి, చిట్యాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మోతె : నర్సింహాపురంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మోతె : కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. గురువారం మోతె మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని 57 మంది లబ్ధిదారులకు మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామాల్లో తాగు, సాగు నీరు అందించి, మౌలిక వసతులు మెరుగు పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పి.పుల్లారావు, తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, మాజీ సర్పంచ్ కీసర లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాత్రునాయక్, నాయకులు సామా చిన వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. గురువారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ఆమె కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కొణతం ఉమ, శ్రీనివాసరెడ్డి, బుర్రా పుల్లారెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, గునుకుల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు



నడిగూడెం : జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిలుకూరు : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్టులు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు మీడియంలో ఆచార్యులగూడెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి కె.రమ్య ప్రథమ బహుమతి, ద్వితీయ రామాపురం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి వైష్ణవి, ఇంగ్లిష్ మీడియంలో ప్రథమ బహుమతి జెర్రిపోతులగూడెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి హేమశ్రీ, ద్వితీయ చిలుకూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి చరణ్‌సాయి సాధించినట్లు హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దస్తగిరి, సత్యం, లెనిన్, రవి, వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల 10వ తరగతి విద్యార్థులకు గురువారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు బహుమతులు అందజేశారు. ఈనెల 3వ తేదీన సూర్యాపేటలో జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం గౌరవ అధ్యక్షుడు యడవెల్లి జానయ్య, ఉపాధ్యాయులు నర్సకుమారి, సత్యనారాయణ, శ్రీను తదితరులు ఉన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సాంఘిక శాస్త్రంపై మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రణబోతు గణేష్‌రెడ్డి, వట్టికూటి వీరేందర్ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోతీలాల్, అక్షపతి, ఉమావతి, తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త గ్రామీణ బంద్



మేళ్లచెరువు : సమ్మె పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మునగాల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న చేపట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు కోరారు. గురువారం మునగాల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీడబ్ల్యూ అనుబంధ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, భవన నిర్మాణ కార్మిక రంగం అధ్యక్షుడు షేక్ దస్తగిరి, కార్యదర్శి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, కోల ఆంజనేయులు, షేక్ సైదా, షబ్బీర్, రాజు, నాగరాజు, ఎల్లయ్య, రాంబాబు, రమణయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

మేళ్లచెరువు : ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, వట్టెపు సైదులు కోరారు. గురువారం సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రియా సిమెంట్ కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో వారు పాల్గొని సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, ప్రకాశ్, అజముద్దీన్, శ్రీను, మరియదాస్, హనుమయ్య పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

మునగాల : రాష్ట్రంలో గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గురువారం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. మునగాల, నారాయణగూడెం గ్రామపంచాయతీలకు వలిగొండ ఆంజనేయులు (తహసీల్దార్, మునగాల), బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామాలకు డి.విజయలక్ష్మి(ఇన్‌చార్జి ఎంపీడీఓ), ముకుందాపురం, కోదండరామాపురం గ్రామపంచాయతీలకు బి.సత్యనారాయణ (ఎన్‌ఎస్పీ ఏఈ), నేలమర్రి, ఈదులవాగుతండా గ్రామపంచాయతీలకు బి.నాగుల్ (ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్), ఆకుపాముల, నర్సింహాపురం గ్రామాలకు వి.శ్రీనివాస్(ఏఈ ఐబీ), కలకోవ, జగన్నాథపురం గ్రామాలకు బి.అనిల్‌కుమార్(మండల వ్యవసాయాధికారి), రేపాల, విజయరాఘవపురం గ్రామాలకు ఎస్.భూపాల్‌రెడ్డి (మండల పంచాయతీ అధికారి), గణపవరం, తిమ్మారెడ్డిగూడెం గ్రామపంచాయతీలకు బి.సత్యనారాయణ (ఆర్‌అండ్‌బీ ఏఈ), మాధవరం గ్రామానికి జువ్వాది రాము (పంచాయతీరాజ్ ఏఈ), నరసింహులగూడెం గ్రామానికి టి.హరిత (వెటర్నరీ వైద్యాధికారి), తాడువాయి గ్రామానికి వి.భాస్కర్ (పశు వైద్యాధికారి), వెంకట్రాంపురం గ్రామానికి బి.శ్రావణి(పశు వైద్యాధికారి), కొక్కిరేణి గ్రామానికి టి.నరసింహామూర్తి (ఏఈ, ఎన్నెస్పీ), సీతానగరం గ్రామానికి జి.రుత్విక్ (ఏఈ, ఎంబీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

నేరేడుచర్ల మండలంలో..

నేరేడుచర్ల : సర్పంచ్‌ల పదవీకాలం గురువారం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి, పుల్గంబండతండాకు కె.రాజేశ్వరి (ఇరిగేషన్ ఏఈ), బోడలదిన్న, బురుగులదిన్నలకు ఎల్.మధు (పంచాయతీరాజ్ ఏఈ), బక్కయ్యగూడెం, మేడారంనకు ఎస్‌కె జావిద్ (మండల వ్యవసాయాధికారి), సోమారంనకు శ్రవంతి (డిప్యూటీ తహసీల్దార్), పత్తేపురం, వైకుంఠాపురం గ్రామాలకు పి.అమరేందర్‌రెడ్డి (ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ), దిర్శించర్లకు పి.శంకరయ్య (ఎంపీడీఓ), కల్లూరు, ముకుందాపురంలకు ఈ.విజయకుమారి(ఎంపీఓ), కందులవారిగూడెం, రోళ్లవారిగూడెంకు ఆర్.విజయనిర్మల (ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్), పెంచికల్‌దిన్నకు ఎస్.సైదులు(తహసీల్దార్), దాసారం, ఎల్లారంనకు రవినాయక్ (పశు వైద్యాధికారి)ను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు ఎంపీడీఓ శంకరయ్య తెలిపారు.

మేళ్లచెరువు మండలంలో..

మేళ్లచెరువు : మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు గురువారం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మేళ్లచెరువు, రేవూరు గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారిగా ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, హేమ్లాతండా, వెల్లటూరు గ్రామాలకు తహసీల్దార్ జ్యోతి, కందిబండ, నల్లబండగూడెంలకు ఎంపీఓ వీరయ్య, రామాపురం, యతిరాజపురం తండాలకు మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వేపలమాధవరం, యర్రగట్టు తండాలకు పంచాయితీరాజ్ ఏఈఈ రంగరాజు, కప్పలకుంటతండా, రామాంజనేయతండాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకన్న, వెంకట్రామాపురం, మంగళకుంటతండాలకు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉషారాణిలను నియమించారు.

ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

హుజూర్‌నగర్ : రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని 11వ వార్డు జాషువానగర్ ఎస్సీ కాలనీలో గత ఎంపీ నిధులు రూ.8 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కస్తాల సీతారాములు, పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య, బెంజిమెన్, జానయ్య, నాగేశ్వరరావు, కౌన్సిలర్లు విజయ వెంకటేశ్వర్లు, ధనమ్మ పాల్గొన్నారు.